757) నాట \ కదన కుతూహలం

ప॥ తిరొ తిరొ జవరాల తిత్తి తిత్తి యీా । తరలమైన నీతారహార మదురే ॥

చ॥ ధిమి ధిమ్కి తోంగ తోంగ దిద్ధిమిక్కి ఆరే । మమారే పాత్రరావు మజ్జా మజ్జా ।
కమలనాభుని తమకపుటింతి నీకు । నమరెదీరుపు ఇదే అవధరించగదో ॥

చ॥ ఝుకజక్క జంఝుం ఝుణణకిణాని । ప్రకటపు మురువొప్పె భళభళా ।
సకలపతికి సరసపుగొమ్మా నీ । మొకసిరి మెరసె చిమ్ముల మురిపెములా ॥

చ॥ మాయిమాయి యలమేలుమంగ నాంచారి మతి । బాయని వేంకటపతి పట్టపురాణి ।
మ్రోయ జిరుగజ్జెలా నీమ్రోత లానేని । సోయగమైన నీసొలపుం జూపమరే ॥